## గణితము

91. నాల్గంకెల మిక్కిలి పెద్దసంఖ్యకు మరియు రెండంకెల మిక్కిలి పెద్దసంఖ్యకు గల భేదం
1) 90 2) 900 3) 9900 4) 9990

92. పద్మ నెలకు అద్దెనిమిత్తం 1250 రూపాయలు చెల్లించిన 2 సంవత్సరాలలో ఆమె చెల్లించిన అద్దె మొత్తం రూపాయలలో
1) 12500 2) 15000 3) 26000 4) 30000

93. మొదటి ఐదు ప్రధాన సంఖ్యల సరాసరి
1) 3 2) 4.4 3) 5 4) 5.6

94. ఒక సంఖ్య 50 మరియు 60 మధ్య ఉంది ఆ సంఖ్యను 7 చే భాగించగా శేషం 1 వస్తుంది . అయిన ఆ సంఖ్య
1) 51 2) 55 3) 57 4) 59

95. ఒక వ్యక్తి ఒక వస్తువును 1300 కొని 1495 కు అమ్మగా అతనికి వచ్చిన లాభశాతం
1) 6(2/3)% 2)6(1/4)% 3) 15% 4) 20%

96. ఒకవస్తువు 10% లాభమునకు అమ్మిరూ.44 లాభం పొందిన ఆ వస్తువు కొన్నవెల ఎంత ? .
1)400 2) 460 3) 404 4) 440

97. సాత్విక వాళ్ళ స్నేహితురాలి ఇంటికి సాయంత్రం 4:45 గం లకు వెళ్ళి సాయంత్రం 6:20 గం లకు తిరిగి ఇంటికి చేరుకుంది. ఆమె తన స్నేహితురాలి ఇంటి వద్ద గడిపిన సమయం
1) 2 గం., 25 ని 2) 2 గం ,,15 ని
3) 1 గం.. 25 ని 4) 1 గం ... 35 ని

98. ఒక్కొక్కరు రెండు సంవత్సరాల అంతరములో పుట్టిన నలుగురు పిల్లల వయస్సుల మొత్తం 48 సంవత్సరాలైన వారిలో పెద్ద పిల్లవాని వయస్సు ( సంవత్సరాలలో )
1)16 2)15 3)13 4)12

99. ఒక్కొక్క విద్యార్థికి 2/3 కి.గ్రా. మిఠాయిని పంచవలెనన్న 30 కి.గ్రా. మిఠాయిని ఎంత మందికి పంచవచ్చు.
1) 20 2) 45 3) 40 4) 55

100. $5^{a-2} \times 5^{a+4} = 625$ అయిన ' a ' విలువ
1) 1 2) 2 3) 3 4) 4

101. 241000000 సంఖ్య యొక్క ప్రామాణిక రూపం
1) $2.41 \times 10^{9}$ 2) $2.41 \times 10^{8}$
3) $2.41 \times 10^{7}$ 4) $2.41 \times 10^{-8}$

102. $(5^{-1} \times 2^{-1}) \div 6$ విలువ
1) 1/60 2) 3/5 3) 5/3 4) 60

103. 13 మరియు 14 ల వర్గాల మధ్య ఉండే సంఖ్యల సంఖ్య
1) 24 2) 25 3) 26 4) 27

104. 24, 29, 34, 38, x ల యొక్క మధ్యగతం 29 అయిన 'x విలువ
1) 29 కన్నా ఎక్కువ 2) 38 కన్నా ఎక్కువ
3) 29 కన్నా తక్కువ 4)29 మరియు 34ల మధ్య ఉంటుంది

105. 10 , 12 , 14 , 10 , 12 , 16 , 12 , 10 దత్తాంశం యొక్క బాహుళకం
1) 12 2) 10
3) 12(లేదా)10 4) 12 మరియు 10

106. కమ్మీ రేఖాచిత్రాలలో కమ్మీలు
1) ఒకే పొడవును కల్గియుండును
2) ఒకే వెడల్పును కల్గియుండును
3) ఒకే వైశాల్యం కల్గియుండును
4) ఒకే చుట్టుకొలతను కల్గిఉండును

107. శివ 20 % డిస్కౌంట్లో ఒక చొక్కాను కొని , 1600 చెల్లించెను. చొక్కా యొక్క ప్రకటిత వెల –... (రూ.లలో )
1) 1800 2) 1920 3) 2000 4) 2200

108. 36 కు గల కారణాంకాల సంఖ్య
1) 6 2) 7 3) 8 4) 9

109. $60^{0}$– $60^{0}$– $60^{0}$ కొలతలు గల మూలమట్టానికి గల రేఖీయ సౌష్టవ రేఖల సంఖ్య
1) 100 2) 1 3) 2 4) 3

110. క్రింది వాటిలో త్రిభుజం యొక్క కోణాల కొలతలు కాలేనివి
1) $90^{0}$ $70^{0}$, $20^{0}$ 2) $83^{0}$, $70^{0}$, $27^{0}$
3) $67^{0}$, $51^{0}$, $62^{0}$ 4) $40^{0}$, $132^{0}$, $18^{0}$

111. దీర్ఘచతురస్ర పొడవు 60 సెం.మీ. మరియు కర్ణము 61 సెం.మీ అయిన దాని చుట్టుకొలత (సెం.మీ.లలో)
1) 142 2) 122 3) 120 4) 71

112. ఒక వృత్త పరిధి 22 సెం.మీ అయిన దాని వ్యాసం (సెం.మీ.లలో )
1) 3.5 2) 14 3) 11 4) 7

113. దీర్ఘఘనపు తలం యొక్క ఆకారం
1) త్రిభుజం 2) దీర్ఘచతురస్రం
3) వృత్తం 4) అర్ధవృత్తం

114. 40 మీ. పొడవు గల ఒక దీర్ఘచతురస్రాకార తోట వైశాల్యం 1120 చ?మీ? అయిన దాని వెడల్పు (మీ.లలో )
1) 32 2) 30 3) 28 4) 26

115. రామానుజన్ గణిత పరిశోధనా విషయాలన్నీ ముఖ్యంగా దీనికి సంబంధించినవి
1) అప్రోక్సిమేషన్ థియరీ 2) సంఖ్యావాదం
3) విభజన సిద్ధాంతం 4) ఆటోమేటా థియరీ

116. మానసిక చలనాత్మక రంగంలోని అతి నిమ్నస్థాయి లక్ష్యము
1) గ్రహించడం 2) లాక్షణీకరణం
3) అనుకరణం 4) సహజీకరణం

117. " సంశ్లేషణ పద్ధతి " యొక్క ఒక లక్షణము
1) ఉదాహరణ నుండి సూత్రానికి
2) తెలిసిన విషయం నుండి తెలియని విషయానికి
3) సారాంశము నుండి దత్తాంశానికి
4) మూర్తము నుండి అమూర్తానికి

118. ఎడ్గార్ డేల్ శంఖువు నందు అత్యల్ప అభ్యసనమును సూచించునది
1) ప్రత్యక్ష ప్రయోజిక అనుభవాలు
2) ప్రదర్శనా వస్తువులు 3) దృశ్య సంకేతాలు
4) శాబ్దిక సంకేతాలు

119. " ఒక అంకె సంకలనము యూనిట్‌ను ఒకటవ తరగతిలో, 2 – అంకెల సంకలనమును రెండవ తరగతిలో, 3 – అంకెల సంకలనమును 3వ తరగతిలో ఉండునట్లు గణిత పాఠ్యపుస్తకములను తయారుచేశారు.ఇచ్చట విద్యాప్రణాళికను రూపొందించుటలో అనుసరించిన ఉపగమనము
1) శీర్షికా ఉపగమము 2) ఏకకేంద్ర ఉపగమము
3) సర్పిల ఉపగమము 4) ఆగమన ఉపగమము

120. "17, 32, 23, 19, 62 , 37 సంఖ్యలను ఆరోహణక్రమంలో రాయండి "ఈ పరీక్షాంశం ద్వారా పరీక్షించదలచిన విద్యాప్రమాణము
1) కారణాలు చెప్పడం – నిరూపణలు చేయడం
2) వ్యక్తపరచడం 3) అనుసంధానం
4) ప్రాతినిధ్యపరచడం – దృశ్యీకరణం



LIVEWORKSHEETS